A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 78 గురువారం సెప్టెంబర్ 21- 2023 పేజీలు 4. వెల :4 /

### విజయదశమి నుంచి విశాఖ కేంద్రంగా

# రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన.

-కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ముసాయిదా బిల్లుకు కేబినేట్ ఆమోదం.

-ఏపీ వైద్య విధాన పరిషత్ సవరణ బిల్లును ఆమోదించిన కేబినేట్.

-కేబినేట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన మంత్రి చెల్లుబోయిన.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 20: విజయదశమి నుంచి విశాఖ నుంచి పరిపాలన సాగించేందుకు కేబినేట్ నిర్ణయించినట్లు మంత్రి చెల్లబోయిన వేణు గోపాలకృష్ణ తెలిపారు. విశాఖకు కార్యాలయాల తరలింపుకు కేబినేట్ ఆమోదం తెలిపిందని, విశాఖలో కార్యాలయాల ఎంపికపై కమిటీని నియమించాలని సీఎం జగన్ ఆదేశించినట్లు వివరించారు. సీఎం జగన్ అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో బుధవారం నాడు కేబినేట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక బిల్లులకు కేబినేట్ ఆమోద ముద్ర వేసింది. కేబినేట్ నిర్ణయాలను సచివాలయ పబ్లిసిటీ సెల్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి చెల్లుబోయిన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విశాఖలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు ప్రభుత్వ కమిటీ సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటారని వివరించారు. ఈ భేటీలో కీలకంగా ప్రభుత్వ ఉద్యోగులకు జీపీఎస్ అమలు చేసే బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. ఉద్యోగి రిటైర్డ్ అయిన సమయానికి ఇంటి స్థలం లేనివారికి కచ్చితంగా ఇంటి స్థలం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా ఉండాలని నిర్ణయించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత కూడా ఉద్యోగులు, వారి పిల్లలు కూడా ఆరోగ్య శ్రీ కింద అందరూ కవర్ అయ్యేలా చర్యలు తీసుకునేందుకు కేబినేట్ అంగీకరించిందన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల




పిల్లలకు కూడా ఫీజు రియింబర్స్ మెంట్ కింద ప్రయోజనాలు అందేలా చూసేలా నిర్ణయం తీసుకుందన్నారు.

మిగతాది 2లో...

## ఈ బిల్లు నాకు వ్యక్తిగతంగా భావోద్వేగంతో కూడుకున్నది

**- : సోనియాగాంధీ**

మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా నిలబడతానన్న సోనియా

వంటగది నుంచి ప్రపంచ వేదికల వరకు భారత మహిళల పాత్ర ఎంతో ఉందని వ్యాఖ్య

ఈ బిల్లు ఆమోదం పొందితే రాజీవ్ కల నెరవేరుతుందన్న సోనియా



చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు తాము సంపూర్ణంగా మద్దతిస్తున్నామని కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున తాను మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా నిలబడతానని చెప్పారు. వంటగది నుంచి ప్రపంచ స్థాయి వేదికల వరకు భారతీయ మహిళ పాత్ర ఎంతో ఉందని అన్నారు. భారత మహిళలు ఏనాడూ వారి స్వార్థం గురించి ఆలోచించరని... వారు చేసే త్యాగాలు వెలకట్టలేనివని చెప్పారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో సైతం మహిళలు గొప్ప పాత్రను పోషించారని కొనియాడారు. ఆధునిక భారత నిర్మాణంలో పురుషులతో కలిసిన మహిళలు కూడా ఎంతో కృషి చేశారని చెప్పారు. మహిళల రిజర్వేషన్ బిల్లు వ్యక్తిగతంగా తన జీవితంలో కూడా భావోద్వేగంతో కూడిన అంశమని సోనియా అన్నారు. తొలిసారిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని నిర్ణయించే రాజ్యాంగ సవరణను తన భర్త రాజీవ్ గాంధీ తీసుకొచ్చారని చెప్పారు. అయితే అప్పుడు రాజ్యసభలో 7 ఓట్ల తేడాతో ఆ బిల్లు ఓడిపోయిందని... ఆ తర్వాత పీవీ నరసింహారావు హయాంలో రాజ్యసభ ఆమోదం పొందిందని తెలిపారు. ఈ బిల్లు ఆమోదం పొందితే రాజీవ్ గాంధీ కల నెరవేరుతుందని చెప్పారు. ఈ బిల్లు ద్వారా మహిళలకు కల్పించే 33 శాతం రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు కూడా స్థానం కల్పించాలని కోరారు.

# చంద్రబాబు కస్టడి పిటీషన్ పై ముగిసిన వాదనలు తీర్పు నేటికి వాయిదా.

ఆంధ్ర ప్రగతి విజయవాడ సెప్టెంబర్ 20:

టిడిపి మాజీ సీఎం చంద్రబాబును కస్టడీ కి కోరుతూ సిబిఐ వేసిన పిటిషన్ పై విజయవాడ ఏసిపి కోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పు గురువారం ఉదయం 11:30 గంటలకు వేలువరిస్తామని తెలిపారు. చంద్రబాబును ఐదు రోజుల పాటు కస్టడీకి కోరుతూ సీఐడీ తరఫున ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. చంద్రబాబును అన్ని ఆధారాలతోనే అరెస్టు చేశారన్నారు. 'ఈ కేసుతో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ మరింత విచారించాలి. ఈ కేసులో రికవరీ కంటే కుట్ర కోణాన్ని వెలికితీయడం ముఖ్యం. చంద్రబాబును పూర్తిస్థాయిలో విచారిస్తేనే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. స్కిల్ కేసులో నిధులు ఎక్కడెక్కడికి వెళ్లాయో సమాచారం ఉంది. కేసుకు సంబంధించి పూర్తి వివరాలు రాబట్టాల్సి ఉంది" అని సుధాకర్ రెడ్డి వాదించారు.

**-సీఐడీ మీడియా సమావేశాలు ఎలా పెడుతుంది?**

చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ్ లూథ్రా, సిద్ధార్థ్ అగర్వాల్‌లు వాదనలు వినిపించారు. చంద్రబాబును కోర్టులో హాజరుపరిచిన సెప్టెంబరు 10న సీఐడీ కస్టడీ కోరలేదని, మరుసటి రోజు సెప్టెంబరు 11న కస్టడీకి కోరుతూ మెమో ఎలా దాఖలు చేస్తారని కోర్టు దృష్టికి తెచ్చారు. 24 గంటల్లో దర్యాప్తు అధికారి నిర్ణయం మార్చుకున్నారని తెలిపారు. పాత అంశాలతో కస్టడీకి ఎలా కోరతారని ప్రశ్నించారు. అరెస్టు ప్రక్రియ నిబంధనలకు విరుద్ధంగా జరిగిందన్నారు. చంద్రబాబు అవినీతి చేసినట్టు ఎక్కడా ఆధారాల్లేవని.. నాలుగేళ్లుగా ఎవరిని అరెస్టు చేసినా నిధుల దుర్వినియోగం పేరు చెబుతున్నారని పేర్కొన్నారు. "చంద్రబాబును అరెస్టు చేసి విచారణ పేరుతో సీఐడీ ఆఫీసులో ఉంచారు. కొన్ని గంటలపాటు చంద్రబాబును విచారించారు. ఆయన్నుంచి అన్ని విషయాలు రాబట్టామని చెప్పి, మళ్లీ కస్టడీకి ఎందుకు అడుగుతున్నారు. దర్యాప్తు విషయాలపై సీఐడీ మీడియా సమావేశాలు ఎలా పెడుతుంది" అని వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తి తమ నిర్ణయాన్ని గురువారానికి వాయిదా వేశారు.



## చంద్రబాబుపై సి ఓటర్ సంచల సర్వే.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 20:

టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ తర్వాత ఏపీలో పరిస్థితులపై సి ఓటర్ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. సి ఓటర్ సర్వేను ఐఏఎన్ఎస్ న్యూస్ ఏజెన్సీ ట్వీట్. చేసింది.చంద్రబాబు అరెస్ట్‌తో టీడీపీకి విపరీతమైన సానుభూతి వచ్చిందని సి ఓటర్ సర్వేలో వెల్లడైంది. చంద్రబాబు అరెస్ట్ రాజకీయ కుట్రలో భాగమేనని ఏపీ ప్రజలు భావిస్తున్నారని సర్వే తెలిపింది. చంద్రబాబు అరెస్ట్‌తో జగన్‌లో అభద్రతాభావం పెరిగిపోయిందని సి ఓటర్ సర్వే తేల్చింది. చంద్రబాబు అరెస్ట్ వచ్చే ఎన్నికల్లో ప్రభావం చూపడం తథ్యమని వెల్లడించింది. జనసేన పొత్తుతో చంద్రబాబు సీఎం అవ్వడం ఖాయమని సర్వే తేల్చింది. ఆయన అరెస్ట్‌తో పెద్దగా నష్టం జరగదని వైసీపీ నేతలు అభిప్రాయ పడుతున్నారట. బీజేపీ, టీడీపీ, వైసీపీ సానుభూతి పరులతో పాటు ఇతరుల అభిప్రాయాన్ని సర్వే ద్వారా సి ఓటర్ వెల్లడించింది.



## మహిళ రిజర్వేషన్లు ఓకే.. కానీ అది అసంపూర్ణం: రాహుల్ గాంధీ

లోకసభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు తెలిపారు. అదే సమయంలో ఈ బిల్లు అసంపూర్తిగా ఉందని.. ఈ బిల్లులో ఓబీసీల ప్రస్తావన లేదని ఆందోళన వ్యక్తం చేశారు.మహిళా రిజర్వేషన్ బిల్లు దేశ మహిళల విషయంలో ముందడుగు అన్నారాయన. సభలోని సభ్యులందరూ దాని ప్రాముఖ్యతను అంగీకరించాలన్నారు రాహుల్ గాంధీ"అయితే మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళల రిజర్వేషన్ గురించి ప్రస్తావన లేదని.. అందుకే ఈ బిల్లు అసంపూర్తిగా ఉందని నేను భావిస్తున్నాని రాహుల్ అన్నారు. దేశంలో ప్రతి మహిళకు రిజర్వేషన్లు అందేలా చూడటం చాలా ముఖ్యమని" నొక్కి చెప్పారు రాహుల్ గాంధీ.మహిళా రిజర్వేషన్లు అమలు చేసేందుకు కొత్త జనాభా లెక్కలు, డీలిమిటేషన్ అవసరమని కేంద్రం ప్రకటించడం పట్ల రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రెండు విషయాల నాకు వింతగా అనిపించాయన్నారు రాహుల్.




## టిడిపి ఎంపీ ఎమ్మెల్యేలు మూకుమ్మడి రాజీనామా?

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 20: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టును వచ్చే ఎన్నికల్లో టిడిపి క్యాష్ చేసుకోవాలని భావిస్తున్నట్టు కనిపిస్తోంది. ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో అందుకోసం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుంది.

మిగతాది 3లో...

# చంద్రబాబు అరెస్టుపై ఉవ్వెత్తున ఎగిసిన ఉద్యమం.

**-వాడవాడలా ఉద్యమము. -ఐటి ఉద్యోగులు మేము సైతం అంటూ కథనరంగంలో.**

**-నంద్యాలలో పోస్ట్ కార్డుల ఉద్యమం ఉధృతం.**

**-తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా దూదేకుల సంఘం నాయకులు నిరాహార దీక్షలు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 20:
మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ నంద్యాల నియోజకవర్గంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా దూదేకుల సంఘం ఆధ్వర్యంలో ఎనిమిదో రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.. మాజీ ఎమ్మెల్యే నంద్యాల నియోజకవర్గంలో ఇంచార్జ్ భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో ఈ నిరాహార దీక్షలు చేపట్టారు. ఎనిమిదో రోజు కొనసాగుతున్న నిరాహార దీక్షలకు అపూర్వ స్పందన లభించింది. దూదేకుల ఫెడరేషన్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాబన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత ఎనిమిది రోజులుగా సాగుతున్న ఈ నిరాహార దీక్షలకు పట్టణంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అక్రమ అరెస్టు నిర్సిస్తూ పోస్ట్ కార్డుల ఉద్యమము తీవ్రంగా అయింది. పట్టణంలోని రోడ్లపై కూడా వచ్చి పోయే ప్రయాణికులు కూడా ఆగి పోస్ట్ కార్డులను తీసుకొని వాటి పై సంతకం పెట్టి పోస్ట్ చేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయి. చంద్రబాబుపై జగన్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెంబడి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. కొన్ని లక్షల మంది విద్యార్థులు స్కిల్ డెవలప్మెంట్ కింద ఉద్యోగాలు సంపాదిస్తే ఈ సైకో జగన్ కనపడటం లేదా అంటూ దూదేకులకు సంఘం నాయకుల ఆగ్రహం వ్యక్తం చేశారు. వాడవాడలా దేశ దేశంలో ప్రపంచంలోను నారా చంద్రబాబునాయుడు కు వస్తున్న మద్దతును చూసి జగన్ ప్రభుత్వం వారు గడగడ ఉనికి పోతుందని గోస్పాడు మాజీ ఎంపీటీసీ దూదేకుల హుస్సేన్ పేర్కొన్నారు. ఎక్కడైనా ఒక నాయకుడు అరెస్టు అయితే దేశంలోనూ ఆ ప్రాంతంలోనూ ఎతకాన్ని ప్రపంచంలో కూడా నారా చంద్రబాబునాయుడు కున్న మద్దతును చూసి ప్రజలే ఆశ్చర్యం చెందుతున్నారు. వాట్ వాడల స్కిట్ డెవలప్మెంట్ తో ఉద్యోగాలు పొందిన విద్యార్థులు సైతం మేము సైతం రోడ్డుపైకి వచ్చి మద్దతు పలుకుతుండటం విశేషం. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించిన చంద్రబాబును కక్షపూరితంగా రాజకీయంగా ఎదుర్కొనలేక దొడ్డదారులు అర్ధరాత్రి వేళ అరెస్టు చేశారని విమర్శించారు. నంద్యాల అభివృద్ధి చెందిందంటే కేవలం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే అభివృద్ధి చెందింది అన్న విషయం పట్టణ ప్రజలందరికీ తెలుసు అన్నారు. బుధవారం దీక్షలో పాల్గొన్నవారు డాక్టర్ బాబాన్, భూమా హుస్సేన్, వెంకటయ్య, మున్సిపల్ కౌన్సిలర్ జైనాభి, పండ్లాపురం పెద్ద హుస్సేన్, ఆదాము, గబ్బారు శీను, ఎల్ఐసి ఉసేను లాయర్ బాలాజీ,మాజీ కౌన్సిలర్ దస్తగిరి, మిద్దె ఉసేనప్ప,ఆదాం సాహెబ్, భీమవరం మాబ్ హుస్సేన్, రఫీ, డి. పకీరయ్య,డి. బాలుడు, మదార్, కన్నయ్య, దస్తగిరి, షేక్షా రైల్వే రఫీ తో పాటు పలువురు పాల్గొన్నారు.
నంద్యాల పట్టణంలో రోడ్ల వెంబడి టేబుల్లు వేసుకుని పోస్ట్ కార్డు ఉద్యమాన్ని నంద్యాల టిడిపి నాయకులు భూమా బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.. దారిన పోయే ప్రజలు సైతం నేను సైతం అంటూ ముందుకు వచ్చి పోస్ట్ కార్డులను తీసుకొని వాటిని పోస్ట్ చేయడం విశేషం.




# ధర్మాస్పత్రిలో ఆభాను తొలగించాలి



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 20:
నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు ఇబ్బంది కలిగించే .ఆబా. ను తొలగించాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో హాస్పటల్ లోకి వెళ్లి పరిశీలించడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ బి కే ఎం యు జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు తెలిపారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కొత్తగా.ఆబా.సిస్టం పెట్టడం వలన పేషెంట్లు వారి బంధువులు క్యూ లైన్ లో గంటలక కొద్ది నిలబడడం జరుగుతుంది అనంతరం 12 గంటలు దాటిందంటే ఓపి అయిపోయిందని వెనక్కి పంపడం జరుగుతుంది ఇలా ఇబ్బంది పాలు అవుతున్న ఏమాత్రం పట్టించుకోని సూపరిండెంట్ అని అన్నారు.నంద్యాల చుట్టుపక్కల ప్రాంతాల నుండి వేల సంఖ్యలో పేద ప్రజలు ధర్మాస్పత్రికి వస్తే మనకు న్యాయం జరుగుతుందని వస్తారు కానీ ఇక్కడికి వచ్చి చూస్తే పేషెంట్లు హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకోవాలి అంటే ఆధార్ కార్డు తీసుకుని మరియు స్మార్ట్ ఫోన్ తీసుకొని రావాలంట ఓటిపి వస్తుందంట అప్పుడు వార్డులకు పంపిస్తారు అంట ఇలాంటి సమస్యల పైన హాస్పటల్ కి వచ్చే పేషెంట్లు అనేక ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది కనుక వెంటనే అధికారులు .ఆబా.ను తొలగించి పాత పద్ధతిలోనే పేషంట్లకు స్టేట్మెంట్ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా డిమాండ్ చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఏసేబు రాంబాబు రమణ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి అక్రమ అరెస్ట్ తట్టుకోలేక. తెలుగుదేశం అభిమాని గుండెపోటుతో మృతి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 20:
నంద్యాలలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీ అక్రమ అరెస్ట్ కు బాధపడుతూ తెలుగుదేశం అభిమాని వేములపాడు గురువ రాజు గుండెపోటుతో మృతిచెందాడు.నంద్యాల పట్టణం టెక్కె ప్రాంతానికి చెందిన గురువ రాజు తెలుగుదేశం పార్టీకి వీరాభిమాని.తెలుగుదేశం పార్టీ పేద ప్రజలకోసం ,యువతకోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టడంతో టిడిపి అంటే ఎంతో ప్రేమ.నంద్యాలలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన బహిరంగ సభ అనంతరం వేకువజామున అన్యాయంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టడంతో మనస్తాపానికి గురయ్యారు. కుటుంబసభ్యులు,స్నేహితులతో చెప్పుకుంటూ అన్యాయంగా అరెస్ట్ చేశారని వారితో బాధపడేవారు.ఆదివారం గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు ఆసుపత్రికి తేసుకొనిపోవడంతో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందారు.ఆయనకు ఇద్దరు పిల్లలు బాబుకు 5 ఏళ్లు,పాపకు 3 ఏళ్లు కుటుంబ పెద్ద మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# ముఖ్యమంత్రి పర్యటన పట్ల జిల్లాకు ఒరిగిందేమిటి?

**-సిపిఐ (యంయల్) ఆర్ ఐ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి రవిరాజ్.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 20:
నంద్యాల జిల్లాలోను కర్నూలు జిల్లా లోను పర్యటనలు చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వల్ల ఉభయ జిల్లాలకు ఒరిగిందేమి లేదు ప్రజాధనం దుర్వినియోగం తప్ప ఏ ఒక్క ప్రాజెక్టు నైన పూర్తి చేసిన పాపాన లేదన్నారు ప్రతిపక్షం లో వున్నప్పుడు అధికారంలోకి వస్తే రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టు లను పూర్తి చేస్తానని చెప్పి మాటతప్పి మడమ తిప్పారని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో పూర్తైన వాటికి శంకుస్థాపనలు చేయడం తప్ప ఉభయ జిల్లాలకు ఒరిగిందేమి లేదన్నారు. ఉభయ జిల్లాలో నెలకొన్న సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి సమస్యలు చెప్పుకోవడానికి కూడా అనుమతించక వామపక్షాల నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం సిగ్గు చేటయిన విషయమని ఆయన అన్నారు ఉభయ జిల్లాలో సరైన రోడ్లు డ్రైనేజీ లేవు గిరిజనులకు ఇచ్చిన భూములను చూపాలని ఎన్ని సార్లు స్పందన లో విన్నవించుకున్న స్పందించకపోవడం ప్రభుత్వ జూనియర్ ప్రాధమిక పాఠశాల లో సరైన సదుపాయాలు లేక వారికి రావాల్సిన నిధులు రాకపోవడం వలన సరైన భోజనం లేక ఫుడ్ పాయిజన్ అవుతు అవస్థలు పడుతున్నారు. ఏడాదికి ఏడాది డిగ్రీ పట్టాలు పట్టుకుని వస్తున్న వారికి ఉద్యోగాలు లేక నిరుద్యోగులకు సరైన పనులు లేక అల్లాడుతున్నారు. కొలిమిగుండ్ల రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ లో ఎంతమంది నిరుద్యోగులకు ఉపాధి చూపారో చూపాలన్నారు. అతివృష్టి అనావృష్టి వలన రైతులు అల్లాడుతుంటే అరకొర సాయం తప్ప ఇంకేం లేదన్నారు మహిళలకు పెద్దపీట అంటు నిత్యావసర సరుకుల ధరలను పెంచుకుంటూ వెళ్తున్నారు తప్ప రాష్ట్రం లో మహిళల పైన జరుగుతున్న అఘాయిత్యాలపై నోరు మెదిపిందేదన్నారు. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని సమస్యలపై నోరు మెదిపిన వారిపైన అక్రమంగా కేసులు బనాయించడం తప్ప జగనన్న అభివృద్ధి అంటూ రంగులు పూసుకొవడం తప్ప ఇంకేమి ఒరిగిందేమి లేదన్నారు కేంద్రం మెడలు వంచైనా రాష్ట్రానికి ప్రత్యేక హొదాను తీసుక వస్తానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి గారు మోడీ కాళ్ళవద్ద ప్రత్యేక హొదాను తాకట్టు పెట్టారని ఆయన ఆరోపించారు

## శ్రీశైలం దేవస్థానం పరిధిలో పేకాట ఆడిన ఒక కానిస్టేబుల్ ఐదుగురు హోంగార్డ్స్ ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీచేసిన జిల్లా ఎస్పీ.

**-చట్ట విరుద్ధంగా ఎవరు ప్రవర్తించిన ఉపేక్షించేది లేదు.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 20:
నంద్యాల జిల్లా లో పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీశైల దేవస్థానం నందు 18-09-2023 వ తేదిన పోలీసు డిపార్ట్మెంట్ కు సంబంధించిన ఒక కానిస్టేబుల్ ఐదుగురు హొంగార్డ్స్ లు పేకాట ఆడుతున్నారని సోషల్ మీడియాలో వీడియో వైరల్ అవుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ గారు దానిపై స్పందించి పోలీస్ అధికారులతో సంబంధిత వీడియో పై నివేదిక తీసుకుని పోలీస్ డిపార్ట్మెంట్ కు చెందిన వారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

# ప్రజా సమస్యలను పరిష్కరించండి.

**-మండల స్థాయి స్పందనకు 101 దరఖాస్తులు.**

**-జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.**

నంద్యాల/ బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 20:
బండి ఆత్మకూరు మండలంలో ప్రజా సమస్యలకు సంబంధించి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని మండల స్థాయి, సచివాలయ స్థాయి అధికారులు చిత్తశుద్ధితో చురుకుగా పనిచేసి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ అధికారులను ఆదేశించారు. బుధవారం బండి ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ తో పాటు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య ఇతర జిల్లా అధికారులు ప్రజల నుండి వినతులను స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ బండి ఆత్మకూరు మండలంలో రెవెన్యూ సర్వీసులకు సంబంధించి అనేక సమస్యలు వస్తున్నప్పటికీ పరిష్కారం కావడం లేదని... మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది కోఆర్డినేషన్ చేసుకుని నిర్దేశిత కాల పరిమితిలోగా పరిష్కరించాలన్నారు. స్పందనలో దాదాపు 100కు పైగా దరఖాస్తులు వచ్చాయని సక్రమంగా పనిచేసి పరిష్కరిస్తే ఇన్ని దరఖాస్తులు రావని సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి వచ్చే సమావేశానికి సమస్యలన్నీ పరిష్కారం కావాలన్నారు. నిబంధనల మేరకు అవకాశం ఉన్నంత వరకు పరిష్కరించాలన్నారు. ప్రతి సచివాలయంలో స్పందనకు సంబంధించి మూడు రిజిస్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. క్రింది స్థాయి సిబ్బందిలో చాలా గ్యాప్ ఉన్నట్లు స్పష్టమవుతోందని.... కారణాలు చెప్పకుండా సరి చేసుకుని సమస్యలను పరిష్కరించే దిశలో పనులు చేయాలన్నారు.
మండల స్థాయి స్పందనలో కొన్ని వినతులు
1) బండి ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన అనురాధ స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాల వెనుక ప్రాంతం లోతట్టు గా ఉన్నందువల్ల నీరు నిల్వ ఉండి పిచ్చి మొక్కలు పెరిగి పాఠశాల లోపలికి పాములు ప్రవేశిస్తున్నాయని... పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా త్వరగా వాటిని శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
2)బండి ఆత్మకూరు మండలం జి.లింగాపురం గ్రామ వాస్తవ్యుడు నూరుల్లకు పెద్దల నుండి వచ్చిన పొలం సర్వే నంబర్ 633 ను అనుభవం మీద పొలం సాగుచేసుకుంటున్నానని.... కానీ ఆ పొలానికి కొలతలు,హద్దులు చూపించి పాసువుక్కులు ఇప్పించగలరనీ కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.
3) బండి ఆత్మకూరు మండలం శింగవరం కాపురస్థుడు రాముడు ప్రభుత్వం ఇచ్చిన సర్వే నంబర్ 5.64 లో 0.50 సెంట్ల భూమిని సాగు చేసి జీవనం సాగిస్తున్నానని.... ఆ భూమిని తన పేరు మీద ఆన్లైన్ లో మరియు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించగలరనీ కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకున్నాడు.
మండల స్థాయి స్పందన కార్యక్రమంలో 101 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.



# వినాయక నిమజ్జోత్సవాన్ని మతసామరస్యంతో జరుపుకోండి.

## -జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.





3ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 20:
ఈ నెల 22వ తేదీ నిర్వహించే వినాయక నిమజ్జోత్సవాన్ని మతసామరస్యంతో ఒకరినొకరు సహకరించుకుంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ముగించుకోవాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులను, అధికారులను సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై గణేష్ కేంద్ర ఉత్సవ కమిటీ సభ్యులతో ద్వితీయ కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. డిఆర్ఓ పుల్లయ్య, గణేష్ మహోత్సవ కేంద్ర సమితి కమిటీ అధ్యక్షులు గంగిశెట్టి విజయకుమార్, రామకృష్ణ విద్యా సంస్థల అధినేత జి. రామకృష్ణారెడ్డి, కార్యాధ్యక్షులు వైద్యం నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి నెరవాటి అమర్నాథ్, సివి చలం బాబు, నిమ్మకాయల సుధాకర్, కోశాధికారులు ధమాం శంకర్, రమణ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఈ నెల 22న స్థానిక చిన్నచెరువు కట్ట వద్ద నిర్వహించే వినాయక నిమజ్జోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మతసామరస్యంతో నిర్వహించుకోవాలని సూచించారు. వాట్సాప్ లలో ప్రసారమయ్యే రూమర్లను ప్రజలు నమ్మద్దని విస్తృత ప్రచారం కల్పించాలని ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు. ఉత్సవ కమిటీ సభ్యులు సూచించిన రూట్ మ్యాప్ ప్రకారం అధికారుల చేపట్టాల్సిన పనులు నేటి సాయంత్రంలోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ప్రార్థన సమయాల్లో ఎలాంటి డ్రమ్స్, అధిక శబ్దాలతో వాయిద్యాలు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.
జిల్లాలో దాదాపు 260 విగ్రహాలు నిమజ్జనం కానున్నాయని అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకున్నామని డిఎస్పి జాయింట్ కలెక్టర్ కు నివేదించారు. దాదాపు 500 మంది పోలీస్ బందోబస్తుతో అన్ని పాయింట్లలో భద్రతా చర్యలు చేపట్టామన్నారు. రోడ్ ప్యాచ్ వర్కులు, భారీ కేడింగ్, అవసరమైన చోట వైద్య శిబిరాలు, చెరువులో పుట్టీలు, స్విమ్మర్లు అవసరమైన వరకు ఏర్పాటు చేసుకొని నిమజ్జనం పూర్తయ్యే వరకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జేసీ ఆదేశించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారుల బృందం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ శ్రీనివాసులను ఆదేశించారు. ఊరేగింపు ప్రదేశాల్లోని ముఖ్య కూడలి ప్రాంతాల్లో త్రాగునీటి వసతి ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

# విజయదశమి నుంచి విశాఖ కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన.

విద్యార్థుల కోసం ఐబీ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయ
రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ విద్యావిధానాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐబీ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో ఐబీ సంస్థతో ఉన్నతాధికారులు ఈ మేరకు ఐబీ సంస్థ ప్రతినిధులతో ఒప్పందంపై సంతకాలు చేసినట్లు తెలిపారు. మన రాష్ట్రంలోని పిల్లలు విదేశాల్లో చదువుకునేందుకు కమ్యూనికేషన్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు ఐబీ సంస్థతో ఎంవోయూ చేసుకున్నట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి క్రమంగా ఐబీని విస్తరిస్తరించడం ద్వారా విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపరుస్తామని తెలిపారు. ఉన్నత విద్యకు సంబంధించి మన విద్యార్థుల్లో అత్యున్నత విద్యా ప్రమాణాలు, అందుకు తగ్గ సర్టిఫికెట్ గుర్తింపు కోసం ప్రఖ్యాత యూనివర్శిటీలతో సంయుక్త సర్టిఫికేషన్ ఉండేలా యూనివర్సిటీల చట్టంలో సవరణలకు కేబినేట్ నిర్ణయం తీసుకుందని మంత్రి చెల్లుబోయిన తెలిపారు. దీంతో విద్యార్థుల డిగ్రీలకు జాయింట్ సర్టిఫికేషన్ అమలైతుందన్నారు. ప్రైవేటు యూనివర్శిటీల్లో కూడా నాణ్యత ఉండేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి వివరించారు. నూతన సవరణ ప్రకారం ఇంతకు ముందు ఉన్న ప్రైవేటు యూనివర్శిటీలు, కొత్తగా ఏర్పాటు చేసే ప్రైవేటు యూనివర్శిటీలకు ప్రపంచంలోని టాప్ 100 యూనివర్శిటీలతో టై అప్ ఉండేలా చేస్తుందన్నారు.
కేబినేట్ సమావేశంలో మరిన్ని కీలక నిర్ణయాలు ఇవే..
– కాంట్రాక్టు ఉద్యోగులకు పర్మినెంట్ చేసేందుకు నిర్ణయించింది. తద్వారా.. 10,115 మంది కాంట్రాక్టు ఉద్యోగులు, 11,630 మంది ఏపీవీవీపీలో పనిచేసే ఉద్యోగులకు మేలు చేకూరుతుంది.
– ప్రభుత్వ ఉద్యోగి రిటైర్మెంట్ అయ్యేనాటికి ఇంటిస్థలం అందించాలని నిర్ణయం తీసుకున్నాం. దాన్ని ప్రభుత్వ బాధ్యతగా తీసుకుంటాం. అలాగే.. రిటైర్ అయిన ఉద్యోగుల కుటుంబాల పిల్లలకు ఆరోగ్య శ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ అమలు చేయాలని నిర్ణయించాం.
క్యాన్సర్ రోగులకు మరింత వైద్య సేవలకోసం గుంటూరు, వైజాగ్ ప్రభుత్వ ఆస్పత్రిలో 350 పోస్టుల భర్తీకి నిర్ణయం. 53 వేల ఉద్యోగాలను వైద్య అరోగ్య శాఖలో ఇప్పటి వరకు ఇచ్చాం. ఒక్క ఖాళీ కూడా ఉండకూడదని నిర్ణయం తీసుకున్నాం. ఒంగోలు,ఏలూరు, విజయవాడ లోని నర్సింగ్ కాలేజీల్లో పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్. ఆరోగ్య సురక్ష ద్వారా మరింత మేలైన వైద్యం అందించాలని నిర్ణయం. సురక్ష క్యాంపులలో మంత్రులు,ఎమ్మెల్యేలు పాల్గొనాలని సీఎం జగన్ ఆదేశించారు. సెప్టెంబరు 30న ప్రారంభమై 45 రోజులపాటు క్యాంపులు జరుగుతాయి. కురుపాం మెడికల్ కాలేజీలో 50 % గిరిజనులకు సీట్లు ఇచ్చేలా నిర్ణయం తీసుకుంది కేబినెట్.
జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పేరుతో కొత్త పథకం ఏర్పాటు. యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ కు ఎంపికైన ఏపీ అభ్యర్థులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. ఈ మేరకు జగనన్న సివిల్ సర్వీస్ ప్రోత్సాహనికి కేబినెట్ ఆమోదం తెలిపింది. దీని కింద సివిల్స్ ప్రిలిమ్స్ లో అర్హత సాధించిన అభ్యర్థులకు లక్ష రూపాయలు, మెయిన్స్ లో అర్హత సాధిస్తే మరో రూ. 50 వేలు అదనంగా అందించనున్నారు. సామాజికంగా, ఆర్ధికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఈ ప్రోత్సాహకం అందించనున్నారు.
కాకినాడ బల్క్ డ్రగ్ ప్రాజెక్టును నక్కపల్లికి తరలిస్తూ నిర్ణయం. ప్రభుత్వ భూమిలోనే ఈ ప్రాజెక్టును పెట్టాలని కేంద్రం ఆదేశాల మేరకు ఈ నిర్ణయం.
హైకోర్టు లో 28 మంది డ్రైవర్ల నియామకానికి నిర్ణయం.
భూదాన్ చట్టంలో సవరణలకు ఆమోదం.
ఏపీ వైద్య విధాన పరిషత్ సవరణ బిల్లుకి ఆమోదం
పోలవరం ముంపు బాధితులకు 8424 ఇళ్ల నిర్మాణానికి ఆమోదం.
అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణకు, పీఓటీ చట్ట సవరణకు ఆమోదం.దేవాదాయ చట్ట సవరణ బిల్లుకి ఆమోదం.
విశాఖపట్నంలో ఐదు ఎకరాల్లో ఓ భారీ కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది కేబినెట్. వైజాగ్ పరిపాలనా రాజధాని అనేది ఆల్రెడీ నిర్ణయం జరిగింది. పరిపాలనా సౌలభ్యం ప్రకారం జరుగుతుంది. రాజధానిగా తక్కువ ఖర్చుతో వైజాగ్ పూర్తవుతుంది.
తొమ్మిది మంది జీవిత ఖైదీలకు క్షమాభిక్ష పెట్టాలని నిర్ణయం.

# నిజాయితీకి వేసే సంకెళ్లను చూస్తూ ఊరుకుంటే భవిష్యత్తులో బానిసలుగా బ్రతకాల్సిందే.

## -ఏపీ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షులు వై నాగ శేషు.



ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 20:
రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను దోపిడీని కక్షపూరిత ఆలోచనలను కట్టడి చేయకుంటే ప్రభుత్వాన్ని పాలిస్తున్న నేరస్తుల చేతిలో రాష్ట్ర ప్రజలు మొత్తం బానిసలుగా బ్రతకాల్సిందే. ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్ర ప్రజల సెంటిమెంట్ను అడ్డుపెట్టుకొని అధికారంలోకి వచ్చిన మొదలు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అభివృద్ధిని గాలికి వదిలి నిరుద్యోగులను నట్టేట ముంచి కూల్చడమే తప్ప నిర్మించడం తెలియని నాయకులకు ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.
సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్ర ఖజానాను వాళ్ళ అమ్మ బాబు సొమ్ము లాగా డబ్బులు వెదజల్లడం చూస్తుంటే అప్పు చేసి పప్పుకూడు పెట్టినట్టు ఉంది సంక్షేమ పథకాల పేరుతో ఖజానాను ఖాళీ చేస్తే రాబోవు రోజుల్లో రాష్ట్ర పరిస్థితి ఏ విధంగా ఉంటుందో ఒక్కసారి ఆలోచించుకోవాలి.
యువతకు జాబ్ క్యాలెండర్ లేదు 200 యూనిట్ల ఉచిత కరెంట్ లేదు పోలవరం పూర్తి కాలేదు ధరల నియంత్రణ లేదు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు అదుపులో లేవు ఉద్యోగులకు జీతాలు సక్రమంగా లేవు అలాగే సమాన పనికి సమాన వేతనం అని ఎలక్షన్ల ముందు ప్రగల్బా ప్రగల్బాలు పలికిపలికి ఔట్సోర్సింగ్ వాళ్లను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి చెప్పిన మాటలన్నీ తుంగలో తొక్కి కక్ష సాధింపు చర్యలతో తమ పబ్బం గడుపుకుంటున్న నాయకులకు ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని తెలియజేస్తున్నాం.



# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ముగిసిన వినాయక చవితి వేడుకలు.

ఆంధ్ర ప్రగతి రుద్రవరం సెప్టెంబర్ 20:
మండలంలోని నరసాపురం గ్రామంలో బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి వేడుకలు ఘనంగా ముగిశాయి. వినాయక చవితి వేడుకల్లో భాగంగా ఆర్యవైశ్యులు వినాయకుని విగ్రహాన్ని తమ కాలనీలో కొలువు తీర్చి మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో వినాయకునికి ఇష్టమైన ఉండ్రాళ్ళు, బెల్లం చెరకు, లడ్డు, ఇతర నైవేద్యాలు ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరము విగ్రహాన్ని మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి గ్రామ సమీపంలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘం పెద్దలు పాల్గొన్నారు.

# సింగవరం గ్రామంలో పేదల అనుభవిస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలి. సిపిఎం




ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు సెప్టెంబర్ 20:
బండి ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలతో కలిసి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రత్నమయ్య పార్టీ మండల కమిటీ సభ్యులు రామచంద్రుడు డేవిడ్ రాజు మాట్లాడుతూ సింగవరం గ్రామంలో దళితులు 70 ఎకరాలు అసైన్మెంట్భూములను ప్రభుత్వ భూములను పేదలు తమ యొక్క కష్టార్జితంతో సాగు చేసుకుని 20 సంవత్సరాలగా అనుభవిస్తున్నారు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ భూములను అనుభవములో ఉన్నవారికి హక్కులు కల్పించాలని ఆర్డినెన్స్ ఇవ్వడం జరిగింది స్థానిక అధికారులు పేదలు వేసుకుంటున్న భూములను పరిశీలించి వారికి ఆన్లైన్లో నమోదు చేసి పట్టాదారు పాస్ బుక్కులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు పై సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా విచారం వ్యక్తం చేశారు కొన్ని సంవత్సరాలుగా పేదలు అనుభవిస్తున్న భూములకు ఎందుకు హక్కులు కల్పించలేదని ప్రతినెలా జరిగే అసైన్మెంట్ కమిటీలో ఎందుకు ఈ సమస్యను తీసుకో రాలేదని తాసిల్దార్ ను వివరణ కోరగా గ్రామంలో ఎలాంటి భూములు లేవని క్రింది స్థాయి అధికారులు తప్పుడు రిపోర్ట్ ఇచ్చారని తెలపడంతో కలెక్టర్ విచారం వ్యక్తం చేసి వెంటనే విచారణ చేయవలసిందిగా ఆదేశించాడు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుబ్బారాయుడ రామచంద్రుడు సింగవరం గ్రామ పేదలు గౌరమ్మ లింగమ్మ దావీదు రమేష్ పకీరయ్య రవి తదితరులు పాల్గొన్నారు

# “గాంధీ” విగ్రహానికి వినతి పత్రం అందించిన ఎన్ ఎండి ఫిరోజ్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 20:
తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఎన్ఎండి ఫరూక్ ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ “రాజారెడ్డి రాజ్యాంగం” వద్దు “అంబేద్కర్ రాజ్యాంగం” ముద్దు అంటూ నినాదాలు చేస్తూ నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి గాంధీ చౌక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్అనంతరం టీడీపీ నాయకులతో కార్యకర్తలతో కలసి మహాత్మా నియంత జగన్ రెడ్డి చేస్తున్న అరాచకాలు చూడండి అంటూ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.

# సుబ్రమణ్య స్వామి కి వెండి తొడుగు వితరణ.

ఆంధ్ర ప్రగతి పాణ్యం సెప్టెంబర్ 20:
పాణ్యం మండలం కొత్తూరు గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి నంద్యాల వాస్తవ్యులు అయినటువంటి
పల్లె వెంకట దేవేంద్ర
వారి ధర్మపత్ని
ఉషా సాయి
మరియుజి
పల్లె వెంకటకృష్ణ
వారి ధర్మపత్ని
కవిత చైతన్య



ఈ దంపతులు అనుకున్నటువంటి కోరిక నెరవేరడం చేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఒక కిలోవెండి ఆభరణం అయినటువంటి సుబ్రహ్మణ్యస్వామి వెండి కవచాన్ని చేయించడం జరిగింది.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు అయినటువంటి
కంపమల్ల సుబ్బసత్యనారాయణ శర్మ కు దాతలు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి వెండి తొడుగుని అందజేయడం జరిగింది.

# బ్లడ్ క్యాన్సర్ పైభయం వద్దు. -అత్యాధునిక చికిత్స తో సంపూర్ణ ఆరోగ్యం.

## -క్యాన్సర్ కణాలపై సర్జికల్ స్ట్రయిట్. -హెమటాలజిస్ట్, బి ఎం టి స్పెషలిస్ట్ డాక్టర్ గణేష్ జైషేత్వార్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 20:
భారతదేశంలో ఎందరో బ్లడ్ క్యాన్సర్ భారిన పడుతన్నారని,అత్యాధునిక వైద్యం ద్వారాబ్లడ్ క్యాన్సర్ ను సంపూర్ణంగా నయం అవుతున్నాయని యశోదా హాస్పిటల్ సీనియర్ హెమటాలజిస్ట్ బి ఎం టి డాక్టర్ గణేష్ జైషేత్వార్ పేర్కొన్నారు. స్థానిక సూరజ్ గ్రాండ్ హోటల్ లో బ్లడ్ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో బ్లడ్ క్యాన్సర్ బారిన పడినవారు భయంతో ముందుకురావడం లేదన్నారు.బ్లడ్ క్యాన్సర్ పై భయాలు పక్కన పెట్టీ రండి ,అంత్యదునిక వైద్య విధానంతో సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి వెళ్ళవచ్చు అన్నారు.కాన్సర్ బారిన పడిన రోగుల శరీరంలో క్యాన్సర్ కణాలపై వైద్యులు సర్జికల్ స్ట్రయిట్ చేసి ఎందరికో పునర్జన్మ ఇచ్చామని పేర్కొన్నారు.రాయలసీమ ప్రాంతానికి చెందిన రాముడు పోలీస్ శాఖలో పని చేసేవారని ,మరొకరు లీలావతి ఇద్దరు వివిధ రకాల క్యాన్సర్ వ్యాధికి గరై మా వద్ద వైద్యం తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యవంతులు అయ్యారని అన్నారు.క్యాన్సర్ ను జయించి సొసైటీలో రియల్ హీరో లు కావడంతో ఇద్దరిని సన్మానించారు.హైదరాబాద్ సోమాజీ గూడ లోని యశోదా ఆసుపత్రి అధ్వర్యంలో బ్లడ్ క్యాన్సర్ బారిన పడిన వారిని ముందుకు రావడానికి,ఆడుకోవడానికి ప్రజలను ప్రోత్సహించడానికి లక్షంగా పెట్టుకుందని అన్నారు.బ్లడ్ క్యాన్సర్ ను హేమటోలాజిక్ క్యాన్సర్ అని కూడా పిలుస్తారు అన్నారు.క్యాన్సర్ లో లుకేమియా,లింపోమా,మల్టిపుల్ మైలోమా అనే వివిధ రకాల క్యాన్సర్లు వున్నాయని అన్నారు.ప్రజలు బ్లడ్ క్యాన్సర్ భారిన పడకుండా ప్రపంచ బ్లడ్ క్యాన్సర్ రోజు" నేటి నిర్ధారణ, రేపటి ఆశ" అనే ధ్యేయంతో క్యాన్సర్ ను ముందుగా గుర్తించి నయం చేసేవిధంగా అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.బ్లడ్ క్యాన్సర్ లో ఆధునిక కిమోథెరపీ ఇమ్యూనో థెరపీ ,భోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంట్ వంటి అత్యంత ఆధునిక వైద్య విధానాలతో బ్లడ్ క్యాన్సర్ ను నయం చేయవచ్చని అన్నారు.మా ఆసుపత్రికి ధైర్యంగా ముందుకు వచ్చి వైద్యం చేయించుకున్న ఎందరో పూర్తిగా నయం అయిందని అన్నారు.నంద్యాల లో ప్రతి మూడవ బుధవారం క్రిటికల్ కేర్ ఆసుపత్రిలో బ్లడ్ క్యాన్సర్ కు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.బ్లడ్ క్యాన్సర్ భారిన పడినవారు వ్యాధి నిర్ధారించి అవసరమైతే హైదరాబాద్ కు రావాల్సి వుంటుందని,మిగతావారికి ఇక్కడే వైద్యం అందిస్తానని పేర్కొన్నారు.

# నాటు సారా స్థావరాలపై విస్తృత దాడులు.

ఆంధ్ర ప్రగతి పాణ్యం సెప్టెంబర్ 20:
నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల అడిషనల్ ఎస్పీ జి. వెంకటరాముడు గారి పర్యవేక్షణలో నంద్యాల జిల్లా టాస్క్ ఫోర్స్ టీమ్, ఇంటెలిజెన్స్ టీం మరియు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు లక్ష్మణ్ దాస్ అధ్యక్షతన నంద్యాల జిల్లాలో పాణ్యం మండలం రాంభూపాల్ రెడ్డి తాండ గ్రామ పరిసర ప్రాంతాల్లో నాటు సారాయి భట్టీలు కలిగి ఉన్నారనే సమాచారం మేరకు దాడులు చేసి 03 నాటు సారాయి భట్టీలు (డిస్టిలేషన్ పాయింట్లను) ధ్వంశం చేసినారు. ఇందులో నాటుసారాయికి ఉపయోగించిన సామాగ్రిని డ్రమ్‌లను ధ్వంసం చేసి 5700 లీటర్ల బెల్లం ఊటను పారబోసినారు.ఈ బట్టీలకు సంబందించి 05 ని గుర్తించడం జరిగింది. వారు పరారీలో ఉన్నారు త్వరలో వారిని అరెస్ట్ చేయడం జరుగుతుంది.

ఈ కార్యాక్రమంలో టాస్క్ ఫోర్స్ అదికారులు లక్ష్మన్ దాస్,ప్రవీన్ కుమార్ మరియు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదికారి అయిన శ్రీలక్ష్మి వారి సిబ్బంది పాల్గొన్నారు.



# కృష్ణా నది ట్రైబ్యునల్ లో ఏపీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

ఏపీ ప్రభుత్వానికి కృష్ణా ట్రైబ్యునల్ లో ఎదురుదెబ్బ తగిలింది. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ఇంటర్ లొకేటరీ అప్లికేషన్ ను ఏపీ ప్రభుత్వం వేసిన సంగతి తెలిసిందే. 90 టీఎంసీల నీటిని తెలంగాణ వాడకుండా ఆపాలంటూ ఇంటర్ లోకేటరీ అప్లికేషన్ లో కోరింది. అయితే ఈ అప్లికేషన్ ను ట్రైబ్యునల్ కొట్టివేసింది. దీన్ని విచారించే అధికారం తమకు లేదని... దీనికి తగిన వేదికను ఆశ్రయించాలని ప్రభుత్వానికి సూచించింది.




# ప్రజల కోసం ఎన్ని అవమానా లైన భరిద్దాం! నారా లోకేష్.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 20:
ఈనెల 21 నుంచి జరగనున్న వర్షాకాలఅసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని టిడిఎల్పి నిర్ణయించింది. అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజల పక్షాన తమ వానిని గట్టిగా వినిపించాలని నిర్ణయించుకున్నారు. రాష్ట్రంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు చంద్రబాబు అరెస్ట్ తదనంతరం జరిగిన పరిణామాలపై అసెంబ్లీలో చర్చకు పట్టు పట్టాలని టిడిపి ఎల్పిలో పార్టీ నేతలు నిర్ణయించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అధ్యక్షతన జూమ్ ద్వారా టీడీఎల్పీ సమావేశం జరిగింది. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఈ సమావేశంలో పాల్గొనగా నారా లోకేశ్ ఢిల్లీ నుంచి జూమ్ యాప్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. తొలుత అసెంబ్లీ సమావేశాలు జరగనున్నందున హాజరుకావాలా? వద్దా? అనే అంశంపై వాడీ వేడిగా చర్చించారు. అయితే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని నారా లోకేశ్ తెలిపారు. పోరాటమే అజెండాగా టీడీపీ పనిచేయాలని లోకేశ్ సూచించారు. ప్రజల కోసం ఎన్ని అవమానాలైన భరిద్దామని నారా లోకేశ్ సభ్యులకు సూచించారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్‌తోపాటు పలు ప్రజా సమస్యలపై గళమెత్తేందుకు చట్ట సభలను వేదికగా చేసుకోవాలని ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదులుకోకూడదని లోకేశ్ సూచించారు. శాసన సభ, మండలి సమావేశాలకు హాజరుకావాలని నారా లోకేశ్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. చట్టసభలలో చేయాల్సిన పోరాటం అక్కడ చేద్దాం అలాగే వీధుల్లో చేయాల్సిన పోరాటం వీధుల్లో చేద్దామని లోకేశ్ సూచించారు. చంద్రబాబు నాయుడుపై వైసీపీ వేసిన ముద్రను తొలగించేందుకు తమ నాయకుడి అరెస్ట్ అక్రమం అని నిరూపించేందుకు అసెంబ్లీ సమావేశాలు ఒక వేదికగా తీసుకోవాలని లోకేశ్ సూచించారు.

-మైక్ ఇవ్వకపోతే పోరాటమే
అయితే స్పీకర్ తమ్మినేని సీతారాం తమకు మైక్ ఇవ్వడం లేదని పలువురు సభ్యులు లోకేశ్ దృష్టికి తీసుకెళ్లారు. అధికార పార్టీ సభ్యులకే అత్యధిక సమయం మైక్ ఇస్తున్నారని ప్రతిపక్ష పార్టీగా తమకు మైక్ ఇవ్వడం లేదని తెలిపారు. అయితే సభలో మాట్లాడే అవకాశం ఇవ్వకుంటే నిరసనలు చేపట్టాలని సూచించారు. సభలో అవకాశం కోసం



చూద్దామని ఇవ్వకపోతే జగన్ అవినీతిని ఎండగట్టేందుకు ప్రజాక్షేత్రంలోకి వెళ్లాల్సిందేనని సూచించారు. ఇదే సందర్భంలో రాబోయే రోజుల్లో మరిన్ని అరెస్టులు ఉంటాయంటున్న ప్రచారంపైనా చర్చించారు. అందుకు తగినట్లుగా అసెంబ్లీ లోపలా, బయట పార్టీ కార్యచరణ రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని లోకేశ్ దిశానిర్దేశం చేశారు. మంత్రులు కవ్వింపు చర్యలకు పాల్పడినా.. రెచ్చగొట్టినా సమన్వయంతో వ్యవహరించాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు లోకేశ్ దిశానిర్దేశం చేశారు.

# టిడిపి ఎంపీ ఎమ్మెల్యేలు మూకుమ్మడి రాజీనామా?

ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా ఇతర రాష్ట్రాలు, దేశాల్లోనూ చంద్రబాబు అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ ఆందోళనలు చేపట్టారు. ఇది ఒకింత సక్సెస్ అయిందనే చెప్పాలి. స్కిల్ డెవలెప్‌మెంట్ స్కాం కేసులో చంద్రబాబు అరెస్ట్ ను నిరసిస్తూ ప్రజల్లోకి వెళ్లేందుకు చేస్తున్న అనేక ప్రయత్నాల్లో ఇది ఒకటి. నిరసన ప్రదర్శనలతో పాటు ప్రముఖుల చేత బాబు అరెస్ట్ ను ఖండించడం ద్వారా ప్రజల మనసును గెలుచుకోవడం లక్ష్యంగా పార్టీ నేతలు కార్యాచరణను సిద్ధం చేశారు.వరస కేసులతో...మరోవైపు స్కిల్ డెవలెప్‌మెంట్ స్కాం కేసులో న్యాయ పోరాటం కూడా పార్టీ చేస్తుంది. పేరున్న న్యాయవాదులను రంగంలోకి దింపి బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నారు. మరోవైపు చంద్రబాబుపై ప్రభుత్వం వరస కేసులు పెడుతోంది. స్కిల్ డెవలెప్‌మెంట్ స్కాం కేసుతో పాటు తాజాగా ఫైబర్ గ్రిడ్ కేసులో కూడా పీటీ వారెంట్ ఇచ్చింది. దీంతో చంద్రబాబుపై రాజకీయ కక్ష సాధింపు చర్యగా దీనిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుంది. అందులో భాగంగానే ఉద్యమాన్ని పీక్స్ కు తీసుకెళ్లడానికి అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తుంది. తమ అధినేత నిర్దోషిగా బయటపడతారని చెబుతున్నప్పటికీ వరస కేసులతో ఆయన ఇప్పుడిప్పుడే బెయిల్ పై బయటకు రాలేరన్నది విశ్లేషకుల అంచనా. మూకుమ్మడి రాజీనామాలు...అయితే తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం తెలుగుదేశం ఎమ్మెల్యేలు మూకుమ్మడి రాజీనామాలు చేయడానికి సిద్ధం అయ్యారని తెలుస్తోంది. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ అసెంబ్లీ సమావేశాల ప్రారంభమయిన తర్వాత అందరూ రాజీనామా చేసి బయటకు రావాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. రేపటి నుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. అయితే ఈ అసెంబ్లీ సమావేశాల్లో మొదటి రోజు రాజీనామా చేస్తారా? లేదా రెండు మూడు రోజులు తాము చర్చకు పట్టుబట్టి చివరి రోజున రాజీనామా చేయాలని వారు భావిస్తున్నట్లు సమాచారం. అయితే ఉప ఎన్నికలకు సిద్ధమవుతారా? లేదా? అన్నది తేలాల్సి ఉంది. దీనిపై ఇంకా చర్చ జరుగుతుంది.ఎమ్మెల్యేలు.. ఎంపీలు...టీడీపీ ఎమ్మెల్యేలు ప్రస్తుతం 19 మంది ఉన్నారు. ముగ్గురు ఎంపీలున్నారు. వీరంతా మూకుమ్మడి రాజీనామాలు చేసి చంద్రబాబు అరెస్ట్‌ను జాతీయ స్థాయిలో హాట్ టాపిక్ గా మార్చే ప్రయత్నంలో ఉంది. అయితే రాజీనామాలు ఎప్పుడు చేస్తారు? ముహూర్తం ఎప్పుడు? అన్నది ఇంకా నిర్ధారణ కాకపోయినా జగన్ ను నిలువరించడానికి మాత్రం తమ రాజీనామాలు ఉపయోగపడతాయని పార్టీ సీనియర్ నేతలు భావిస్తున్నారు. ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు మినహా అందరూ రాజీనామా చేసి దేశంలో చంద్రబాబు అరెస్ట్ ఒక హాట్ టాపిక్ చేయాలన్న లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ఉంది. మరి జగన్ కు మాత్రం ఇది కొంత ఇబ్బంది తప్పదని కూడా విశ్లేషకులు చెబుతున్నారు. రాజీనామాలు చేసిన ఎమ్మెల్యేలు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర చేపట్టాలని కూడా నిర్ణయించినట్లు తెలిసింది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# ఘనంగా గణనాథుల నిమజ్జనం.

## -ఉత్సాహంగా గణేష్ విగ్రహాల ఊరేగింపు.




ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 20:
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో కొలువుదీరిన గణేశుల నిమజ్జనం కనుల పండుగగా నిర్వహించారు. మూడు రోజులపాటు ఘనంగా పూజలు అందుకున్న వినాయక ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి, వాహనాలపై బ్యాండ్ మేళాల మధ్య వీధుల గుండా ఊరేగించారు.ఏకదంతుడికి బాణ సంచ కాలుస్తూ, డప్పులచప్పుళ్లు,మేళాతాళాల మధ్య భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు.
గణపతి బప్పా మోరియా.. గణేశ్ మహరాజ్‌కి జై.. అంటూ నినాదాలు చేస్తూ వినాయకులను గంగమ్మ ఒడిలోనికి చేర్చారు. వినాయక నిమర్జనం సందర్భంగా మహానంది ఎస్సై నాగేంద్రప్రసాద్ పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జంప్ రోప్ లో సత్తా చూపిన శ్రీశైల హై స్కూల్ విద్యార్థులు.

ఆంధ్ర ప్రగతి ముందే ఎలా సెప్టెంబర్ 20:.
సెప్టెంబర్ 8,9,10 వ తేదీలలో తెనాలి లో , అన్నా బత్తుల స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి జంప్ రోప్ పోటీలలో శ్రీశైల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విజయడంకా మోగించారు . వారిలో కె. జాహ్నవి బాయ్– స్వర్ణ పతాకం, కె. సింధు– రజిత పతాకం, పి. నేహప్రియ, మనస్వి, అక్షయ కాంస్య పతకాలు సాధించారు .అక్టోబర్ లో జరిగే జాతీయస్థాయి జంప్ రోప్ పోటీలలో పాల్గొనబోతున్నారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ను మరియు విద్యార్థులను ఎం.పీ పోచా బ్రహ్మానంద రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు

